జయశంకర్ సార్‌కు ఘన నివాళి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 6: తెలంగాణ సిద్ధాంత కర్త, ఆచార్య జయశంకర్ సార్ జయంతిని జిల్లావ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సార్ విగ్రహాలు, చిత్ర పటాలకు అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం సార్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. తెలంగాణ కోసం జీవితకాలం పోరాటం చేసిన మహనీయుడని స్మరించుకున్నారు.

కలెక్టరేట్‌లో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

బాన్సువాడలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

లింగంపేటలో డీఈవో రాజు..

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్, వివిధ కుల సంఘాల నాయకులు

బాన్సువాడలో బీఆర్ఎస్ నాయకులు..

గాంధారిలో..

కామారెడ్డిలోని ఎస్పీ కార్యాలయంలో..

నాగిరెడ్డిపేట తహసీల్ కార్యాలయంలో..

పట్టణ సీఐకి ప్రశంసాపత్రం అందజేత

సీఐ చంద్రశేఖర్‌రెడ్డికి ప్రశంసాపత్రం అందజేస్తున్న డీజీపీ జితేందర్

కామారెడ్డి, ఆగస్టు 6 : మెదక్ జిల్లా శంకరంపేట్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఒక హత్య కేసులో సరైన సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టి, నేరస్తుడికి జీవిత ఖైదు శిక్షతోపాటు జరిమానా విధించేలా పరిశోధన చేసిన ప్రస్తుత కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో మంగళవారం డీజీపీ జితేందర్ ఆయనకు ప్రశంసా పత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లాలో గతంలో బిచ్కుంద సీఐగా పని చేసిన కృష్ణకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సింధూశర్మ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ కృష్ణను అభినందించారు.

పెద్ద చెరువును పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి, ఆగస్టు 6 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్‌ను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మంగళవారం పరిశీలించారు. చుట్టు పక్కల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. పెద్ద చెరువు దగ్గర బండ్ ప్లాంటేషన్‌లో భాగంగా ఈత మొక్కలు నాటాలని, చెరువు కట్టపై ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. అనంతరం మొక్కను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇందూ ప్రియ, వైస్ చైర్మన్ ఉరుదొండ వనిత, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఫారెస్టు, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

అరెస్టుకు నిరసనగా ఏనుగు వర్గీయుల ధర్నా

బాన్సువాడ, ఆగస్టు 6 : బాన్సువాడ మండలంలోని కొత్తాబాదీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ఏనుగు రవీందర్‌రెడ్డి వర్గీయులను మంగళవారం గ్రామంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న నేపథ్యంలో పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టుకు నిరసన ఉదయం రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదుట రవీందర్‌రెడ్డి వర్గీయులు ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందస్తు అరెస్టుపై పట్టణ ఎస్‌హెచ్‌వో కృష్ణను వివరణ కోరగా గ్రామంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో పాల్గొంటున్న ఎమ్మెల్యే పోచారాన్ని నిలదీయాలని సోషల్ మీడియాలో వచ్చిన సమాచారం మేరకు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏనుగు వర్గీయులు మాసానిశ్రీనివాస్‌రెడ్డి, గణేశ్, కొత్తకొండ భాస్కర్, యూనుస్, లాయక్, రహీం, అక్బర్, సాయిలు, కమలాకర్‌రెడ్డి, అంబర్ సింగ్, హన్మాండ్లు, కౌన్సిలర్ శ్రీను తదితరులు ఉన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

బాన్సువాడ టౌన్, ఆగస్టు 6 : పుట్టిన నాటి నుంచి ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని బాన్సువాడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భూలక్ష్మి తెలిపారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బాన్సువాడ పట్టణంలోని మాతా-శిశు దవాఖాన, పట్టణంలోని గూడెం గల్లీలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాన్సువాడ దవాఖాన మెడికల్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, ఆర్ఎంవో సుజాత, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మానిక, బోధన సిబ్బంది ఆని, అనసూర్య, లక్ష్మి, శ్రీలత, శ్రీదేవి, హెడ్ నర్సులు ఆరోగ్యజ్యోతి, సుబ్బాయమ్మ, 11వ వార్డు కౌన్సిలర్ లింగమేశ్వర్, విద్యార్థినులు పాల్గొన్నారు.

బైక్ పైనుంచి పడి వ్యక్తికి గాయాలు

నస్రుల్లాబాద్, ఆగస్టు 6 : బీర్కూర్ మండలం కల్లూర్ గ్రామానికి చెందిన చిన్న కాశీరాం బీర్కూర్ నుంచి కల్లూర్ గ్రామానికి వెళ్తుండగా సాంబాపూర్ గ్రామం వద్ద బైక్ అదుపుతప్పి కింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం బాన్సువాడ ఏరియా దవాఖానకు తరలించారు.

నూతన బస్సు సర్వీసు ప్రారంభం

రాజంపేట్, ఆగస్టు 6 : రాజంపేట మండలం తలమడ్ల, ఆరెపల్లి, ఆరెపల్లి తండా గ్రామాలకు నూతన బస్సు సర్వీసు మంగళవారం ప్రారంభించారు. బస్సు సౌకర్యం కల్పించడం ఎంతో సంతోషం గా ఉందని విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

దరఖాస్తు చేసుకోవాలి

రాజంపేట్, ఆగస్టు 6 : మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల వసతిగృహంలో స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్సెస్సీ, పని అనుభవం ఉన్న 25 నుంచి 40 ఏండ్ల వయస్సు ఉన్న మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సెస్సీ మెమో, ఆధార్‌కార్డు వెంట తీసుకొని రావాలని సూచించారు.

ఎస్సైని కలిసిన గ్రామస్తులు

బాన్సువాడ(పిట్లం), ఆగస్టు 6 : పిట్లం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజును మండలంలోని అస్నాపూర్ గ్రామస్తులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అస్నాపూర్ గ్రామ యువకులు అభిలాశ్, భాస్కర్, నజీం, సాయిలు ఉన్నారు.

విద్యార్థులకు నూతన చట్టాలపై అవగాహన

భిక్కనూరు, ఆగస్టు 6 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నూతన చట్టాలపై కళాబృందం సభ్యులు మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, భిక్కనూరు హెడ్ కానిస్టేబుల్ నరేందర్‌రెడ్డి, కళాబృందం, షీటీం, ఏహెచ్‌టీయూ రాజేందర్, పోలీసు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ మండలశాఖ అధ్యక్షుడిగా శ్రీకాంత్

రాజంపేట్, ఆగస్టు 6 : జాతీయ మానవ హక్కుల కమిటీ రాజంపేట మండలశాఖ అధ్యక్షుడిగా దుబ్బని శ్రీకాంత్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం నియామక పత్రం అందజేశారు.

రాజంపేటలో వైద్యశిబిరం

రాజంపేట్, ఆగస్టు 6 : మండల కేంద్రంలోని శ్రీశారద శిశు మందిర్ పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా టీఎంహెచ్‌టీ రాజంపేట ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ హరీశ్‌గౌడ్, డాక్టర్ దివ్యభారతి, ఫార్మాసిస్ట్ స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండరీనాథ్, ఉపాధ్యాయులు ప్రభాకర్, సోనిప్రియ, సుస్మిత, నవ్య, నిఖిత, స్వప్న, రేణుక, స్నేహిత, మానస, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి రూరల్, ఆగస్టు 6 : కామారెడ్డి మండలం శాబ్దిపూర్‌లో మంగళవారం ఫీవర్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవళి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏఎన్ఎంలు వనిత, సుజాత, నాగేంద్రమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బాన్సువాడలో సీడీఎంఏ ఎస్ఈ పర్యటన

బాన్సువాడలోని మినీ ట్యాంక్‌బండ్‌ను పరిశీలిస్తున్న సీడీఎంఏ ఎస్ఈ

బాన్సువాడ, ఆగస్టు 6 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ మున్సిపాలిటీకి హైదరాబాద్ సీడీఎంఏ శాఖ ఎస్ఈ అన్నపూర్ణను ప్రత్యేకాధికారిగా నియమించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 27 వార్డులో ఆమె మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కమిషనర్ శ్రీహరి రాజు తో కలిసి మంగళవారం పర్యటించారు. అనంతరం కల్కి చెరువు కట్ట (మినీట్యాంక్ బండ్), మల్టీజనరేషన్ పార్కును పరిశీలించి మొక్కను నాటారు.

28 రేషన్ దుకాణాలకు 311 దరఖాస్తులు

బాన్సువాడ, ఆగస్టు 6 : బాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, నస్రుల్లాబాద్, మద్నూర్, మహ్మద్‌నగర్, పెద్దకొడప్‌గల్, జుక్కల్, నిజాంసాగర్, డోంగ్లీ మండలాల్లో ఉన్న 28 రేషన్ దుకాణాలకు డీలర్లను భర్తీ కోసం 311 దరఖాస్తులు వచ్చినట్లు బాన్సువాడ ఆర్డీవో రాథోడ్ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాత పరీక్ష ఉంటుందని తెలిపారు.

గద్దర్‌కు ఘన నివాళి

బాన్సువాడ, ఆగస్టు 6 : ప్రజా యుద్ధనౌక, పోరాట యోధుడు గద్దర్‌కు జుక్కల్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఎం జుక్కల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సురేశ్ గొండ, అజయ్‌కుమార్, షేక్ ఫిర్దోస్, గోవింద్, గంగారాం, సాయిలు, వీర య్య, సీహెచ్ గంగారాం, మారుతి, బసుగొండ, పండరి, ప్రకాశ్, కార్మికులు పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్‌గా షేక్ సలాం

బాన్సువాడ, ఆగస్టు 6 : బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి షేక్ సలాంను ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సాయికీర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అకడమిక్ ఇన్‌చార్జి అకీఫ్ హుస్సేన్, వొకేషనల్ ఇన్‌చార్జి సంగ్రామ్ పాల్గొన్నారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

నాగిరెడ్డిపేట, అగస్టు 6: విధి నిర్వహణలో సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్‌డీవో రామకృష్ణ అన్నారు. నాగిరెడ్డిపేట అటవీశాఖ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలో ఫారెస్ట్ వివరాలు, ఎస్ఎమ్ఎమ్ ప్లాంటేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాండూర్ శివారులో సెమీ మెకానికల్ మోడల్ ప్లాంటేషన్‌ను సందర్శించారు. వివరాలను ఎఫ్ఆర్‌వో వాసుదేవ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఆర్వో రవికుమార్, బీట్ ఆఫీసర్ నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటాలి..శుభ్రతను పాటించాలి..

మొక్కను నాటుతున్న 'స్వచ్ఛదనం - పచ్చదనం' ఉమ్మడి జిల్లా పరిశీలకురాలు అన్నపూర్ణ

ఈశ్వరీబాయి విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

ఎల్లారెడ్డి, ఆగస్టు 6: కాలుష్య నిర్మూలన కోసం మొక్కలు నాటాలని, ఆరోగ్య రక్షణ కోసం శుభ్రతను పాటించాలని 'స్వచ్ఛదనం - పచ్చదనం' ఉమ్మడి జిల్లా పరిశీలకురాలు అన్నపూర్ణ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ఎనిమిదో వార్డులో ఆమె మంగళవారం పర్యటించారు. దళితవాడ సమీపంలో ఏర్పాటు చేసిన పార్కును పరిశీలించారు. పార్కులోని బుద్ధుని విగ్రహం ఆమెను ఆకట్టుకున్నది. పార్కులో మొక్కను నాటి నీరు పోశారు. స్థానిక నీటి ట్యాంకులో ఉన్న నీటి ఫ్లోరైడ్ శాతాన్ని పరిశీలించారు. ఆమె వెంట మండల ప్రత్యేకాధికారి, డీఈఈ వెంకటేశ్వర్లు, బల్దియా కమిషనర్ శ్రీహరి, కౌన్సిలర్ నునుగొండ భూదేవి, నాయకులు శ్రీనివాస్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి..

ఎల్లారెడ్డి, ఆగస్టు 6: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఆర్డీవో మన్నె ప్రభాకర్‌తో కలిసి ఆయన మంగళవారం మొక్కను నాటారు. బల్దియా పరిధిలో నాటేందుకు సిద్ధంగా ఉన్న మొక్కలను పరిశీలించారు. అనంతరం ఎల్లారెడ్డి మొదటి ఎమ్మెల్యే ఈశ్వరీబాయి విగ్రహ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈశ్వరీబాయి కుటుంబ సభ్యుల వినతి మేరకు ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్టపై పరిశీలించినట్లు ఆయన తెలిపారు. నివేదికకు ఉన్న తాధికారులకు అందజేస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.

గోకుల్‌తండాలో వైద్యశిబిరం

రామారెడ్డి ఆగస్టు 6: గోకుల్‌తండాలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురిని పరీక్షించి.. అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో రామారెడ్డి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేశ్, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, సూపర్‌వైజర్ జానకి, ఏఎన్ఎంలు పద్మ, శోభ, గంగామణి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

డోంగ్లీ పీహెచ్‌సీలో 'ఆరోగ్య మహిళ'

డోంగ్లీ, ఆగస్టు 6: డోంగ్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న, వైద్య సిబ్బంది పలువురు మహిళలను పరీక్షించారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర ప్రసన్న సూచించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బిచ్కుంద, ఆగస్టు 6: మండలంలోని ఫత్లాపూర్ గ్రామంలో చేపట్టే సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు మంగళవారం ప్రారంభించారు. రూ.ఐదు లక్షల ఎస్‌డీఎఫ్‌తో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని అన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, సిద్ధప్ప పటేల్, గంగాధర్, శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం - పచ్చదనం' విజయవంతం చేయాలి

మద్నూర్‌లో విద్యార్థికి బహుమతిని అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతా రావు

కొనసాగుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం..

ఎల్లారెడ్డి/లింగంపేట/గాంధారి/ నిజాంసాగర్/ రాజంపేట/ నస్రుల్లాబాద్/ పెద్దకొడప్‌గల్ / బిచ్కుంద, ఆగస్టు 6: లింగంపేట మండలంలోని శెట్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో, మండల ప్రత్యేకాధికారి రాజు మంగళవారం తనిఖీ చేశారు. తాగునీటి ట్యాంక్ వద్ద పిచ్చి మొక్కలను తొలగించాలని, వంట గది, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాని సూచించారు. విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల నిర్వహణ రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు సయమపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మలహరి తదితరులు ఉన్నారు. ఎల్లారెడ్డిలో పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో బల్దియా సిబ్బంది నీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

స్వచ్ఛదనం - పచ్చదనం లో భాగంగా గాంధారితోపాటు మాతు సంగెం తదితర గ్రామాల్లో వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేశారు. మాతు సంగెం గ్రామంలో క్లోరినేషన్ పనులను మండల ప్రత్యేకాధికారి బావయ్య, ఎంపీడీవో రాజేశ్వర్ పరిశీలించారు. నిజాంసాగర్ మండలంలోని మల్లూర్, మల్లూర్ తండా, వడ్డేపల్లి గ్రామాల్లో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ఎంపీడీవో గంగాధర్ పర్యవేక్షించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని కుబ్యానాయక్ తండాలో పంచాయతీ కార్మికులు డ్రైనేజీలను శుభ్రం చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను ట్రాక్టర్ బ్లేడ్‌తో తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి శివాజీ తెలిపారు. బిచ్కుంద మండలంలోని మాన్యాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో గోపాలకృష్ణ పాల్గొని నీటి సరఫరా విషయాన్ని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛమైన నీటిని అందించాలని కార్యదర్శికి ఆదేశించారు. కార్యక్రమంలో పశువైద్యుడు భాస్కరన్, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల తదితరులు పాల్గొన్నారు. బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో చేపడుతున్న శానిటేషన్ పనులను డీఆర్డీవో సురేందర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఎం ఐబీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలం దుర్కి జడ్పీహెచ్ఎస్ ఆవరణలో మొక్కలు నాటారు. బీర్కూర్‌లో వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేశారు. గ్రామ శివారులోని చెరువును తహసీల్దార్ లత పరిశీలించారు. కార్యక్రమంలో నస్రుల్లాబాద్ మండల ప్రత్యేకాధికారి దయానంద్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. రాజంపేట మండలంలో మండల ప్రత్యేకాధికారిణి అపర్ణ, ఎంపీడీవో రాజేశం, ఎంపీవో రఘురాం, ఏపీఎం సాయిలు పాల్గొన్నారు.

మల్లూర్‌తండాలో అంగన్‌వాడీ పరిసరాలు, పెద్దకొడప్‌గల్ మండలం కుబ్యానాయక్‌తండాలో శుభ్రంచేస్తున్న సిబ్బంది, గాంధారి మండలం మాతుసంగెంలో క్లోరినేషన్

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, SANTHA VASANTHA, W/o. Santha Ganga Reddy, R/o. H.No. 5-42/10, Bussapur (Vi.), Mendora (Mdl.), Nizamabad (Dist.)-503 218, Telangana, have Changed My Name from SANTHA VASANTHA to ARUGUMEEDI VASANTHA for all Records purpose.
NT-98124

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కాంట్రాక్ట్ ఉద్యోగం పోవడంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఎల్లారెడ్డి, ఆగస్టు 6: కాంట్రాక్ట్ ఉద్యోగం పోవడంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్లారెడ్డిలో సోమవారం చోటుచేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డికి చెందిన మంత్రి సాయిలు 2011 నుంచి ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ దవాఖానలో కాంట్రాక్ట్ పద్ధతిలో మాలి పనిచేస్తున్నాడు. నెలకు రూ.13,600 వేతనంలో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా.. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానకు మాలిగా పనిచేసేందుకు ఉద్యోగి వచ్చాడు. దీంతో సాయిలు ఉద్యోగం పోయింది. ఇటీవల కూతురు వివాహం చేసిన అతడు తీవ్ర మనస్తాపం చెంది సోమవారం రాత్రి క్రిమి సంహారక మందు తాగాడు. కుటుంబీకులు గమనించి ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ విషయమై సాయిలు మాట్లాడుతూ.. తన ఉద్యోగం పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలనే బాధతో ఆత్మహత్యాయత్నం చేశానని చెప్పారు.

పీఆర్టీయూ టీఎస్ మండలాల నూతన కార్యవర్గాలు ఎన్నిక

ప్రమాణస్వీకారం చేస్తున్న నాగిరెడ్డిపేట, లింగంపేట మండల కమిటీల పీఆర్టీయూ బాధ్యులు

నాగిరెడ్డిపేట/లింగంపేట, ఆగస్టు 6: పీఆర్టీయూ టీఎస్ నాగిరెడ్డిపేట మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి తెలిపారు. పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడిగా బి.వాస్‌దేవరావు, ప్రధాన కార్యదర్శిగా కె.సుకుమార్‌గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడిగా ప్రసాద్, మహిళా ఉపాధ్యక్షురాలిగా విజయ, ప్రధాన కార్యదర్శిగా వినిల్‌కుమార్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ నాయకులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పీఆర్టీయూ టీఎస్ లింగంపేట మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి సమక్షంలో లింగంపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రవీంద్రశర్మ, ప్రధాన కార్యదర్శిగా రాజారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా పారు, ఉపాధ్యక్షురాలిగా సరస్వతి, కార్యదర్శిగా దామోదర్, మహిళా కార్యదర్శిగా పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ బాధ్యులు తెలిపారు.

ఎల్లారెడ్డి అగ్నిమాపక శాఖాధికారిగా వినోద్ కుమార్

ఎల్లారెడ్డి, ఆగస్టు 6: ఎల్లారెడ్డి అగ్నిమాపక శాఖ అధికారిగా వినోద్ కుమార్ నియమితులయ్యారు. మద్నూర్ అగ్నిమాపక అధికారిగా పనిచేసిన ఆయనను ప్రభుత్వం ఎల్లారెడ్డికి బదిలీచేసింది. ఈమేరకు మంగళవారం బాధ్యతలను స్వీకరించిన ఆయనకు అగ్నిమాపక సిబ్బందితోపాటు పలువురు అభినందనలు తెలిపారు.

ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

మద్నూర్, ఆగస్టు 6: మండల కేంద్రంలోని ఓ పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఎస్సై విజయ్‌కొండ మంగళవారం తెలిపారు. త